క్లుప్తంగా

వెలంపాలెంలో సూర్యప్రకాశ్ పర్యటన



వెలంపాలెంలో గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న సూర్యప్రకాశ్

రామచంద్రపురం రూరల్: నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ వెలంపాలెంలో సోమవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలవాలని కోరారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నవరత్నాల పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ అయోధ్య అక్షతలు



కోలంకలో అక్షతలు పంపిణీ చేస్తున్న భక్తులు

కాజులూరు: కోలంకలో సోమవారం అయోధ్య రామాలయం నుంచి వచ్చిన రాములవారి అక్షతలను గ్రామంలో పంపిణీ చేశారు. ముందుగా అక్షతలకు దుర్గాదేవి ఆలయంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించి ఇంటింటా పంపిణీ చేశారు. వేదపండితులు ఖండవిల్లి శ్రీనివాసాచార్యులు, కొత్తలంక సుబ్రమణ్యేశ్వరశర్మ తదితరులు అక్షతల విశిష్టతలను భక్తులకు వివరించారు. కార్యక్రమంలో డీఎల్పీ రాజు, దంతులూరి వంశి, కంబాల చిన్నా, గుబ్బల జీవన్‌కుమార్ పాల్గొన్నారు.

కళాశాలను సద్వినియోగం చేసుకోండి



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

రామచంద్రపురం రూరల్: ద్రాక్షారామలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అంబటి భవాని అన్నారు. పాఠశాలలో సోమవారం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మిలతో కలిసి కళాశాల బ్రోచర్‌ను ఆమె ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ గుణ్ణం రాజేశ్వరి, జిల్లా సైన్స్ అధికారి గిరజాల వెంకట సత్యసుబ్రహ్మణ్యం, అధ్యాపకులు వాడ్రేవు పద్మావతి, ఉమాపతి శాస్త్రి, కోడి ప్రసాద్, పిల్లి రాంబాబు, డీఎస్ఎల్ దేవి, కె.శ్రీనివాస్, గాయత్రి పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి



సావిత్రీబాయి పూలేకు నివాళులు అర్పిస్తున్న యూటీఎఫ్ నేతలు

కాజులూరు: సావిత్రీబాయిపూలే ఆశయాలను నేటితరం మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్సీ ఐ.వెంకటరావు అన్నారు. గొల్లపాలెంలో సోమవారం యూటీఎఫ్ నాయకులు సావిత్రీబాయిపూలే 193వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ మహిళలు బయటకు రావాలంటే ఎన్నో ఆంక్షలు ఉండే ఆ రోజుల్లో సావిత్రీబాయి పూలే మహిళా పాఠశాలను స్థాపించి ఎందరో బాలికలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దారన్నారు. జిల్లా వ్యాప్తంగా జయంతి ఉత్సవాలకు హాజరైన 300 మహిళా ఉపాధ్యాయులకు సంఘ నేతలు ఘనంగా సత్కరించి సావిత్రీబాయిపూలే జ్ఞాపికలను బహూకరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, మహిళా జిల్లా అధ్యక్షురాలు బి.నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, మండల గ్రామాలకు చెందిన యూటీఎఫ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రేవు శ్రీనుకు పరామర్శ

కపిలేశ్వరపురం (మండపేట): మాతృ వియోగంతో బాధపడుతున్న కె.గంగవరం మండలం కోటిపల్లికి చెందిన రేవు శ్రీనును మండపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పరామర్శించారు. కోటిపల్లిలోని ఆయన స్వగృహానికి వెళ్లి మాతృమూర్తి సూర్యకాంతం చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర షేక్ అండ్ షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా, జేఎస్ఎస్ పట్టణ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు సాధనాల శివ భగవాన్ తదితరులున్నారు.

ఆమెకు అండగా.. ఆర్థికంగా దన్నుగా..

- పొదుపు సంఘాలకు రుణాలు
- లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారుల కసరత్తు
- ఇప్పటివరకూ రూ.223.49 కోట్లు మంజూరు



ద్వాక్రా మహిళలు

రాయవరం: రాష్ట్ర ప్రభుత్వ మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తోంది. సంక్షేమ పథకాలతో పాటు మహిళలకు విరివిగా రుణాలు ఇస్తూ ఆర్థికంగా పురోగమించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటోంది. పొదుపు సంఘాల పునరుజ్జీవనానికి కావాల్సిన అండదండలు అందిస్తూ వారిలో కొత్త వెలుగులు నింపుతోంది. పొదుపు సంఘాలకు బ్యాంకు లింకేజీతో పాటు, స్త్రీనిధి రుణాలను మంజూరు చేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం మేరకు బ్యాంకు లింకేజి రుణాలు అందించేందుకు వైఎస్సార్ క్రాంతి పథం అధికారులు కృషి చేస్తున్నారు.

క్లస్టర్ పరిధిలో 5,420 సంఘాలు

మండపేట, రామచంద్రపురం క్లస్టర్ పరిధిలోని రామచంద్రపురం, కె.గంగవరం, కపిలేశ్వరపురం, మండపేట, రాయవరం మండలాలున్నాయి. రామచంద్రపురం, మండపేట పట్టణాలతో పాటుగా ఐదు మండలాల మండలాల పరిధిలో 5,420 మహిళా శక్తి సంఘాలున్నాయి. ఈ సంఘాల పరిధిలో సుమారు 75 వేల మంది సభ్యులుగా ఉన్నారు. ద్వాక్రా సంఘాల్లో అర్హులైన సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.212.80 కోట్లు రుణాలు ఇవ్వడాన్ని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గతేడాది డిసెంబరు వరకు 3,522 మహిళా శక్తి సంఘాలకు రూ.254.08 కోట్ల రుణాలను బ్యాంకు లింకేజీగా అందజేశారు. క్లస్టర్ పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరంలో 6,220 స్వయం సహాయక సంఘాల మహిళలకు స్త్రీ నిధి రుణాలుగా రూ.31.10 కోట్లు మంజూరు చేయడం లక్ష్యంగా ఉంది. స్త్రీ నిధి ద్వారా 5,423 మంది డ్వాక్రా మహిళలకు ఇప్పటి వరకు క్లస్టర్ పరిధిలో రూ.30.98 కోట్ల రుణాలుగా అందజేశారు. మిగిలిన రుణ లక్ష్యాలను ఈ ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాల్సి ఉంటుంది.

సకాలంలో చెల్లించడంతో..



"పొదుపు సంఘాల మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడంతో బ్యాంకులు మహిళా శక్తి సంఘాలకు విరివిగా రుణాలు ఇస్తున్నాయి. గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో రుణాలు ఇవ్వలేదు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్న పరిపాలనాపరమైన నిర్ణయాలే దీనికి కారణం."

– కె.రవిరాజా, ఇన్‌చార్జి ఏపీఎం, మండపేట మండలం

లక్ష్యం మేరకు రుణాలు



"గత ఆర్థిక సంవత్సరంలో లక్ష్యానికి మించి రుణాలను మంజూరు చేయడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో నెల వారీ లక్ష్యాలను నిర్ణయించుకుని అర్హత ఉన్న గ్రూపులకు రుణాలను మంజూరు చేయడం జరుగుతుంది. అనుకున్న లక్ష్యాన్ని నిర్దేశించిన సమయంలో పూర్తి చేస్తాం."

– మహమ్మద్ నాజర్ హుస్సేన్, ఇన్‌చార్జి ఏపీఎం, వైఎస్సార్ క్రాంతి పథం, రాయవరం మండలం

కాకినాడ వెళ్లి పింఛను అందజేత



కాకినాడ జీజీహెచ్‌లో పింఛను అందజేస్తున్న వలంటీర్ నాగజ్యోతి

కపిలేశ్వరపురం (మండపేట): కిడ్నీ వ్యాధితో బాధపడుతూ కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మండపేటకు చెందిన టీవీ రవికి వలంటీర్ కొత్తపల్లి నాగజ్యోతి అక్కడకు వెళ్లి సోమవారం రూ.10వేలు పింఛనును అందజేశారు. వలంటీర్‌ను మున్సిపల్ కమిషనర్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, టి.రామ్‌కుమార్ అభినందించారు.

మద్యం విక్రయం కేసులో 39 మంది బైండోవర్



తహసీల్దారు ఎదుట నిందితులను హాజరుపరచిన ఎక్సైజ్ సీఐ భవాని, సిబ్బంది

కాజులూరు: మండల గ్రామాలలో అనధికారికంగా మద్యం, సారా విక్రయిస్తున్న 39 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్టు తాళ్లరేవు ఎక్సైజ్ సీఐ జేవి భవాని తెలిపారు. సోమవారం నిందితులను తహసీల్దారు, మండల మేజిస్ట్రేట్ బి.సాయిసత్యనారాయణ ఎదుట హాజరు పరచారు. నిందితులు మరోసారి నేరానికి పాల్పడితే కేసులు నమోదు చేసి కోర్టుకు తరలిస్తామని, కోర్టు జరిమానాలతోపాటు జైలు శిక్షలు విధించే అవకాశముందని తహసీల్దార్ తెలిపారు. తాళ్లరేవు ఎక్సైజ్ ఎస్సై ఎంవీవీ కుమార్, ఎక్సైజ్, స్థానిక రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సామాన్యుల సంక్షేమమే జగన్ లక్ష్యం

- వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ పరిశీలకులు పట్టాభిరామయ్య చౌదరి
- పింఛన్ల పంపిణీ



అర్తమూరులో పింఛను సొమ్ము అందజేస్తున్న పట్టాభి, వెంకన్నబాబు



వల్లూరులో పింఛన్లు అందజేస్తున్న జెడ్పీటీసీ అబ్బు, ఎంపీపీ సత్యవేణి



అముజూరులో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పింఛనుదారులు, ప్రజాప్రతినిధులు

కపిలేశ్వరపురం (మండపేట): సామాన్యుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ పరిశీలకులు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి అన్నారు. మండపేట మండలం అర్తమూరులో సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ అధ్యక్షతన రూ.3 వేలకు పెంచిన పింఛన్లను పట్టాభి, రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, మాజీ మండల ఉపాధ్యక్షుడు గొలుగూరు విజయభాస్కరరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. స్థానిక సత్యభాస్కర జెడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో సోమవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పట్టాభి, వెంకన్నబాబు మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువనేతలు గొలుగూరి సందీప్‌రెడ్డి, చిర్ల జయరామిరెడ్డి, మందా సుమలత, కొవ్వూరి నాగిరెడ్డి, కర్రి వీర్రెడ్డి, తేతలి భూపతిరెడ్డి, నల్లమిల్లి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా పాలన

కపిలేశ్వరపురం: ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ పాలన సాగిస్తోందని పలువురు వక్తలు అన్నారు. మండలంలోని వల్లూరు, వాకతిప్ప, కోరుమిల్లి, మాచర, టేకిలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాస్ అతిథిలుగా హాజరయ్యారు. ఆయా గ్రామాల సర్పంచులు మీనాకుమారి, కొరిపెల్ల నాగ వెంకట స్రవంతి, ఆచంట సత్యనారాయణ, కుక్కల నాగమణి, వాసంశెట్టి సునీత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాల్లో నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీలు ఉమ్మిడిశెట్టి వీరవేణి, పెందుర్తి శిరీష, సుంకర వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్లు కరెళ్ల శ్రీను, ముత్యాల సతీష్, మేడిశెట్టి గోవిందు, పుట్టా జానకి రామయ్య, వైఎస్సార్ సీపీ గ్రామాల నాయకులు చేంబ్రోలు వీరభద్రరావు, కొరిపెల్ల ఆనందరావు, సలాది వీరబాబు, సలాది అప్పారావు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

పింఛను పెంపుతో..

కె.గంగవరం: పింఛను సొమ్ము పెంపుతో పింఛనుదారుల్లో ఆనందం రెట్టింపు అయిందని సర్పంచులు నానాపరపు కల్యాణి, పిల్లి రాంబాబు, చీకట్ల సునీత అన్నారు. మండల పరిధిలోని అముజూరు, పాణింగపల్లి, యర్రపోతవరంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం పింఛనుదారులకు పెంచిన పింఛను సొమ్ములను గ్రామ పార్టీ కన్వీనర్లతో కలసి వారు పంపిణీ చేశారు. అముజూరులో సీఎం జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మేడిశెట్టి శ్రీను, గెద్దాడ సతీష్, పెంకే రవిచంద్ర, మాజీ ఉప సర్పంచ్ మేడిశెట్టి రాంబాబు, స్థానిక పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అర్హులందరికీ పథకాలు

కాజులూరు: కాజులూరులో ప్రభుత్వం పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాత భారతీ, వైఎస్సార్ సీపీ మండల మహిళా విభాగ నేత, గొల్లపాలెం గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్నవనిక లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. మండలంలోని గొల్లపాలెం, మంజేరు, కుయ్యేరు, ఆర్యావటం, ఒంటితాడి తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, స్థానిక నాయకులు పింఛన్ల పంపిణీ నిర్వహించారు. కార్యక్రమాలలో జెడ్పీటీసీ సభ్యుడు వనుం వెంకటసుబ్బారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోతురాజు బాబూరావు, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ సత్తి శ్రీరామారెడ్డి, యాళ్ల సత్తిబాబు, శేఖర్ శలపాక సర్పంచ్ పోతుల గనిరాజు, పంచాయతి కార్యదర్శి చెల్లుబోయిన వేణుగోపాలరావు, పలువురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

08ఆర్‌సీపీ,21:గొల్లపాలెంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న నాయకులు

వైఎస్సార్ సీపీతోనే గ్రామాల అభివృద్ధి

కపిలేశ్వరపురం (మండపేట): గ్రామాల అభివృద్ధి వైఎస్సార్ సీపీతోనే సాధ్యపడుతుందని ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాసు, జెడ్పీటీసీ కుడుపూడి భవాని అన్నారు. మారేడుబాకలో సోమవారం సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనృసింహుని కల్యాణం

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనృసింహుని ఆలయంలో సోమవారం ఆర్జిత సేవగా స్వామివారి శాంతి కల్యాణం బహుళ ద్వాదశి తిథి నాడు అర్చకులు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆలయంలోని కల్యాణ మండపంలో ప్రత్యేక వేదికపై ఉత్సవమూర్తులను కొలువుదీర్చారు. అనంతరం స్వామివారి శాంతి కల్యాణం విష్వక్సేన పూజతో అర్చకులు ప్రారంభించారు. వేద మంత్రాలతో, మంగళవాయిద్యాల నడుమ కనుల పండువగా ప్రధాన అర్చకుడు పాణింగిపల్లి శ్రీనివాస కిరణ్ ఆధ్వర్యాన స్థానాచార్య వింజమూరి రామరంగాచార్యులు, ముఖ్య అర్చక పి.శ్రీనివాసలు ఈ కల్యాణం నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ ఆధ్వర్యాన సిబ్బంది కల్యాణంలో పాల్గొన్న భక్తులకు స్వామి మూలవిరాట్ దర్శనం కల్పించింది. అలాగే ప్రసాదం ఇచ్చి, అన్నదాన పథకంలో భోజన సౌకర్యం కూడా కల్పించింది. ఆలయ సూపరింటెండెంట్ పి.విజయసారథి పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

సాంప్రదాయ దుస్తుల్లో అలరించిన విద్యార్థులు



మండపేట పాఠశాలలో విద్యార్థులు



భోగి మంటల చుట్టూ నృత్యం చేస్తున్న విద్యార్థులు



హరిదాసు, ధాన్యలక్ష్మి వేషధారణలో చిన్నారులు



నల్లూరు పాఠశాలలో బొమ్మల కొలువు

కపిలేశ్వరపురం: మండలంలోని నల్లూరు, అంగర, కపిలేశ్వరపురం, పడమర ఖండ్రిక తదితర ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సోమవారం సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. నల్లూరు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు విశేషంగా ఆకట్టుకుంది. ఆయా గ్రామాల పాఠశాల ఆవరణల్లో భోగిమంట వేశారు. గొబ్బెమ్మలను అమర్చి సంప్రదాయ పాటలను పాడుతూ నృత్యం చేశారు. గంగిరెద్దులు, హరిదాసు, కొమ్మదాసరి వంటి వేషధారణలో విద్యార్థులు అలరించారు.

మండపేటలో...

పట్టణంలోని ఎస్ఎస్‌వీవీ మున్సిపల్ హైస్కూల్‌లో హెచ్ఎం జి.లత పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థులు సంక్రాంతి సంబరాలు జరుపుకొన్నారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, కమిషనర్ టి.రామ్‌కుమార్, ఎంఈఓలు ఎన్.రామచంద్రరావు, సీహెచ్‌వీ సోమిరెడ్డి, కౌన్సిలర్లు మొండి భవాని, నీలం దుర్గ హాజరయ్యారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో ముగ్గులు అద్దగా విజేతలకు అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సంప్రదాయ దుస్తులను ధరించి భోగి మంటను వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.గోపాలకృష్ణారెడ్డి, వై.వెంకట్రావు నారాయణరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

రామచంద్రపురం రూరల్: ద్రాక్షారామ జెడ్పీ హైస్కూల్ సోమవారం సంక్రాంతి శోభను సంతరించుకుంది. పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని గుణ్ణం రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి అలరించారు. గొబ్బెమ్మలు, భోగి మంటలు, హరిదాసు సంకీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, పాల గరగ ముంతలు నిర్వహించారు. పండగ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాడ్రేవు పద్మావతి, జీవీఎస్ సుబ్రహ్మణ్యం, మెహర్‌సుజాత, భానుగాయత్రి, డీఎస్ఎల్ దేవి, శ్రీమన్నారాయణ, గోవిందరాజు, అరవ విస్సు, ప్రసాద్ రెడ్డి, విఠల్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్‌జీసీ స్టేట్ మానిటరింగ్ ఆఫీసర్‌గా ప్రభావతి



గుండేపల్లి ప్రభావతి (ఫైల్)

సఖినేటిపల్లి: ఏపీ నేషనల్ గ్రీన్ కార్ప్స్ (ఎన్‌జీసీ)స్టేట్ మానిటరింగ్ ఆఫీసర్‌గా సఖినేటిపల్లిలంక జెడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు టీచర్ గుండేపల్లి ప్రభావతి నియామకం జరిగింది. ఈ మేరకు ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు విజయవాడ నుంచి ఏపీ ఎన్జీసీ డైరెక్టర్ పి.స్రవంతి నుంచి సోమవారం వచ్చినట్టు ఆమె తెలిపారు. దీంతో ఇంత వరకూ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్‌గా ఉన్న ఆమెకు పై అవకాశం దక్కింది. కాగా ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్స్ పైన, అన్ని జిల్లాల్లోని ఎకో క్లబ్ స్కూల్స్ నమోదుపైన మానిటరింగ్ చేసే బాధ్యతలను ఆ ఉత్తర్వుల్లో ఆమెకు ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణకు, పరిసరాల పరిశుభ్రతకు, పచ్చని మొక్కలు పెంపకానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యవేక్షిస్తానని ఆమె తెలిపారు.

స్టడీ మెటీరియల్‌తో మెరుగైన ఫలితాలు



అంగరలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ అబ్బు



స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు



ద్రాక్షారామ పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన ప్రజాప్రతినిధులు

కపిలేశ్వరపురం: జిల్లా పరిషత్ పదో తరగతి విద్యార్థులకు అందజేస్తున్న స్టడీ మెటీరియల్‌తో మెరుగైన ఫలితాలను సాధించవచ్చని జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు అన్నారు. మండలంలోని కపిలేశ్వరపురం, అంగర జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో సోమవారం విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. స్టడీ మెటీరియల్‌ను ఉపాధ్యాయుల సమక్షంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు వంగా శ్రీనివాస్, అంగర రాజు, సర్పంచ్‌లు వాసా కోటేశ్వరరావు, తిరునాతి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ యర్రా వీరన్నబాబు, వైఎస్సార్‌సీపీ నేతలు పిప్పర సంపత్‌రావు, శలా కోటేశ్వరరావు, వంగా శ్రీనివాస్, వాసంశెట్టి వాసు పాల్గొన్నారు.

రాయవరం: మండలంలోని చెల్లూరు, రాయవరం జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో జగనన్న విద్యాభారతి స్టడీ మెటీరియల్‌ను సోమవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. చెల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం జి.రాజేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అలాగే రాయవరంలో సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన జెడ్పీటీసీ మంగతాయారు, ఎంపీపీ వెంకటరమణ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించాలన్నారు. విద్యాభివృద్దే లక్ష్యంగా జిల్లా పరిషత్ ద్వారా లక్షలాది రూపాయలు వెచ్చించి, నిపుణులైన ఉపాధ్యాయులతో స్టడీ మెటీరియల్ రూపొందించి పంపిణీ చేస్తున్నట్టు ఆమె తెలిపారు. స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఈవో పి.రామలక్ష్మణమూర్తి, వైఎస్సార్ సీపీ నేత పాలిక గోవిందు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కె.గంగవరం: ప్రభుత్వ పదోతరగతి విద్యార్థులకు అందిస్తున్న స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించాలని ఎంపీపీ పంపన నాగమణి అన్నారు. మండల పరిధిలోని కె.గంగవరం, దంగేరు ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. జెడ్పీటీసీ ఓబులనేని శ్రీవరలక్ష్మీ, ఎంఈఓ నాగరాజు, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాస్, బీసీ నాయకులు పంపన సుబ్బారావు, సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ, హెచ్‌యం వెంకటేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రామచంద్రపురం రూరల్: ద్రాక్షారామ జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు విద్యాభారతి మెటీరియల్‌ను ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా సోమవారం అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని గుణ్ణం రాజేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు తాతపూడి ప్రసన్న విజయ కుమార్, ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి, గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ 162 మంది పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ గిరజాల వెంకటసత్యసుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు వాడ్రేవు పద్మావతి, అద్దంకి గోవిందరాజు, శనివారపు పాపాయి, పసుపులేటి మెహర్‌సుజాత, శ్రీమన్నారాయణ, విఠల్, అరవ విస్సు తదితరులు పాల్గొన్నారు.

వెల్ల జెడ్పీ హైస్కూల్‌లో..

మండలంలోని వెల్ల జెడ్పీ హైస్కూల్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెల్లపుకొండ వీరభద్రరావు ఆధ్వర్యంలో జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ వీరబోయిన సూరిబాబు, ఎంపీటీసీలు చిక్కాల స్వామికాపు, మంచెం దేవిల చేతుల మీదుగా జెడ్పీ సమకూర్చిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.

స్మృతివనం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

పి.గన్నవరం: విజయవాడలో రూ.404 కోట్లతో నిర్మించిన దేశంలోనే అతి పెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని ఈనెల 19న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరిస్తున్నారని పి.గన్నవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి విప్పర్తి వేణుగోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున అంబేడ్కర్‌వాదులు తరలివెళ్లి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పి.గన్నవరంలోని తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విప్పర్తి మాట్లాడారు. విజయవాడ నగరం నడిబొడ్డున స్వరాజ్య మైదానంలో 125 అడుగుల ఎత్తున డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని నిర్మించినట్టు వివరించారు. సీఎం జగన్ అంబేడ్కర్ సూచించిన మార్గంలో పయనిస్తూ సామాజిక న్యాయం అందిస్తున్నారని వివరించారు. జగనన్నతో కలసి అంబేడ్కర్ మహాశిల్ప విగ్రహవిష్కరణలో అందరూ పాల్గొనాలని విప్పర్తి విజ్ఞప్తి చేశారు. జెడ్పీటీసీలు గన్నవరపు శ్రీనివాస్, బూడిద వరలక్ష్మి, సొసైటీ చైర్మన్లు యన్నాబత్తుల ఆనంద్, మెల్లం మహాలక్ష్మి ప్రసాద్, రాష్ట్ర నాయకుడు అడ్డగళ్ల వెంకట సాయిరామ్, సరెళ్ల అప్పారావు, పుచ్చకాయల నర్సింహమూర్తి, కొక్కిరి రవికుమార్, మంగం శ్రీను, జల్లి శ్రీను తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.